సాక్షి ప్రకాశం

ఆదివారం | 26 | ఫిబ్రవరి | 2023



పృథులాద్రికి బ్రహ్మోత్సవాల కళ

మర్రిపూడి మండలంలోని పృథులగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 1 నుంచి ఘనంగా నిర్వహించనున్నారు.

- 8లో..



పురాతన విగ్రహం చోరీ దొంగల అరెస్టు

పురాతన విగ్రహాలు చోరీ చేసిన దొంగల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు.

- 8లో..

గరిష్టం/కనిష్టం
33 /19

వాతావరణం

ఆకాశం నిర్మలంగా ఉంటుంది. పగలు వాతావరణం పొడిగా ఉంటుంది. రాత్రి చల్లని గాలులు వీస్తాయి.

న్యూస్‌రీల్

జేకేసీ జాబ్ మేళాకు విశేష స్పందన



జాబ్ మేళాలో ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్

ఒంగోలు టౌన్: స్థానిక డీఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నోడల్ జవహర్ నాలెడ్జ్ కేంద్రం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన క్యాంపస్ జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చింది. 71 మంది విద్యార్థులు హాజరు కాగా 71 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డి.కళ్యాణి తెలిపారు. హైదరాబాద్‌లోని అమీర్‌పేటలో ఉన్న జిబే సొల్యూషన్స్ కంపెనీ ప్రతినిధులు ఆన్‌లైన్ ద్వారా ఈ ఇంటర్వ్యూలు నిర్వహించారు. కంపెనీ ప్రతినిధులు మురళి, ఐటీ మేనేజర్ మహేష్, హెచ్‌ఆర్ పల్లవి, ఐశ్వర్య తదితరులు ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.11 వేల నుంచి రూ.15 వేల వరకు జీతం వస్తుందని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో జవహర్ నాలెడ్జ్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎవి రాజ్యలక్ష్మీ, కుసుమ కుమారి, మెంటార్ జీఎస్ సురేష్ కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

సబ్‌ప్లాన్ కాలపరిమితి పెంపును స్వాగతిస్తున్నాం

ఒంగోలు టౌన్: ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని 10 సంవత్సరాల కాలపరిమితిని పెంచడానికి స్వాగతిస్తున్నామని దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఒంగోలు ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన మాట్లాడారు. రూ.లక్షా 30 వేల కోట్ల బడ్జెట్ కేటాయింపు వల్ల వచ్చిన ఫలితాలను అసెంబ్లీలో చర్చించి, శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చట్టం అమలులో పారదర్శకత పాటించాలని బడ్జెట్ వాచ్ జిల్లా చైర్మన్ గురజాల రాజేశ్వరరావు కోరారు. సబ్‌ప్లాన్ నిధులతో దళిత గిరిజన పిల్లల సంక్షేమం, అభివృద్ధి కోసం వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. సబ్‌ప్లాన్ వినియోగం గురించి చట్టసభల్లో సమగ్రంగా చర్చించాలని దళిత సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు కోరారు. సమావేశంలో దళిత గిరిజన నాయకులు ఎలిక అంజమ్మ, దాసరి సుందరం, కరవది సుబ్బారావు, బి.శరత్, సీహెచ్ సంపత్‌కుమార్, దార్ల కోటేశ్వరరావు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

నూతన చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

● అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కె.నాగేశ్వరరావు



వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న ఏఎస్పీ కె.నాగేశ్వరరావు

ఒంగోలు టౌన్: నూతన చట్టాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు చెప్పారు. 41ఏ సీఆర్పీసీ నోటీసుల జారీ, అమలు తదితర విషయాలపై జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలకు శనివారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా అవగాహన కల్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓఎంఎస్ 39 ప్రకారం 41ఏ సీఆర్పీసీ అమలు, దానికి సంబంధించి రికార్డుల నిర్వహణ చేసే విధానాన్ని పూర్తి అవగాహన కల్పించారు. చట్టాల అమలులో పోలీసులు నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి వివరించారు. పోలీసు అధికారుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అధికారులు చట్టానికి లోబడి విధులు నిర్వహించాల న్నారు. ఈ కాన్ఫరెన్సులో డీఎస్పీ బి.మరియదాసు, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ దేవప్రభాకర్, పోలీసు లీగల్ అడ్వైజర్ కె.అజయ్ కుమార్ పాల్గొన్నారు.

వామ్మో... భగీరథా!

వివిధ రకాల పంటల్లో కీటకాలు, పురుగులు, ఇతర క్రిములు నాశనం కావటానికి తయారు చేసే పురుగు మందుల ఫ్యాక్టరీ అది... పదుల సంఖ్యలో వివిధ రకాల కెమికల్స్‌ను ఇక్కడ ఉత్పత్తి చేస్తారు. ప్రమాదకర రెడ్ కేటగిరీ ఇండస్ట్రీ భగీరథ కెమికల్స్. ఈ ఫ్యాక్టరీ యాజమాన్యం కనీస జాగ్రత్తలేవీ పాటించకపోవడంతో ఫ్యాక్టరీ వ్యర్థాలతో పరిసర గ్రామాలన్నీ కాలుష్య కాసారాలయ్యాయి. భూగర్భజలాలు విషతుల్యం కాగా.. పరిసరాలన్నీ దుర్గంధంతో నిండిపోయాయి. ఫ్యాక్టరీ వల్ల కాలుష్యం ఏర్పడుతోందని మొదట నివేదిక ఇచ్చిన అధికారుల బృందం తరువాత కాలుష్యం ఏమీలేదంటూ.. ఫ్యాక్టరీ లైసెన్స్ రెన్యువల్ కూడా చేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



ఒంగోలు చర్చి సెంటర్‌లో భగీరథ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు (ఫైల్)



భగీరథ ఫ్యాక్టరీ ఏరియల్ వ్యూ

- కాలుష్యంతో విలవిల్లాడుతున్న పరిసర గ్రామాల ప్రజలు
- సగం ఒంగోలు నగరంతో పాటు 9 గ్రామాల్లో పరిస్థితి దారుణం
- భగీరథ కెమికల్స్ వల్ల పరిసర గ్రామాల ప్రజల ఇక్కట్లు
- భూగర్భ జలాలు కలుషితంతోపాటు దుర్వాసనతో అల్లాడుతున్న వైనం
- 2019లో నలుగురు అధికారుల కమిటీ నీరు, భూమి, గాలి కలుషితం అని నివేదిక
- 2022లో కలుషితం ఏమీ లేదని మరో కమిటీ నివేదిక
- ఫ్యాక్టరీకి అనుకూలంగా నివేదిక ఇవ్వటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఆయా గ్రామాల ప్రజలు

సాక్షి ప్రతినిధి, ఒంగోలు: అదో కెమికల్ ఫ్యాక్టరీ. ప్రమాదకరమైన పురుగుమందులు తయారు చేసే ఈ ఫ్యాక్టరీ పరిసర గ్రామాల ప్రజల పాలిట శాపమవుతోంది. ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలో 18వ డివిజన్ వెంగముక్కలపాలెం గ్రామంలో ఉన్న భగీరథ కెమికల్స్ ఫ్యాక్టరీ నుంచి విడుదలయ్యే వ్యర్థాల వల్ల ఫ్యాక్టరీ పరిసరాల్లో ఉన్న గ్రామాల్లో భూగర్భ జలాలు కలుషితం అయిపోయాయి. దాదాపు ఒక్క వెంగముక్కల పాలెంలోనే 50కి పైగా బోర్లు వాడకంలోనే లేకుండా పోయాయి. భూగర్భ జలాలు మనుషులకు కనీస అవసరాలకు కూడా పనికిరాకుండా పోయాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. కనీసం పశువులు కూడా తాగటానికి పనికిరాకుండా పోయాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ భగీరథ కెమికల్ ఫ్యాక్టరీ ప్రమాదకర రెడ్ కేటగిరీ జోన్ కిందకు వస్తుంది. ఈ ఫ్యాక్టరీ పరిసరాల్లో సగం ఒంగోలు నగరం ఉంది. అంటే 1.50 లక్షల మంది ఈ ఫ్యాక్టరీ వ్యర్థాల వల్ల వచ్చే కాలుష్య బారిన పడుతున్నారు. ఈ ఫ్యాక్టరీ పరిసరాల్లో వెంగముక్కల పాలెం 0.5 కిలో మీటర్ల రేంజ్‌లో ఉంది. దాంతో పాటు తుఫాన్ నగర్ 0.5 కిలో మీటర్లు, చెరువుకొమ్ము పాలెం 1.3 కిలో మీటర్లు, మదర్ థెరిస్సా నగర్ 1.5 కిలో మీటర్లు, యరజర్ల 2 కిలో మీటర్లు, వల్లూరు గ్రామం 5.5 కిలో మీటర్లు, పెళ్లూరు గ్రామం 3.5 కిలో మీటర్లు నేరుగా కొలతలు వేస్తే వచ్చే దూరం.

2019లో కలుషితం అని ఫ్యాక్టరీలో ఉత్పత్తిని ఆపిన అధికారులు:

భగీరథ కెమికల్ ఫ్యాక్టరీ తయారు చేస్తున్న కెమికల్స్, ఫ్యాక్టరీ వదులుతున్న వ్యర్థాల వలన భూగర్భ జలాలు, పక్కనే ఉన్న ఎర్ర వాగు నీరు కలుషితమవడంతో పాటు వాయు కాలుష్యం ఏర్పడుతోందని 2019లో నలుగురు అధికారులతో కూడిన కమిటీ నివేదిక ఇచ్చింది. 2019 ఆగస్టు 1వ తేదీన ఒంగోలు ఆర్డీఓ, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, ఒంగోలు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ, డీడీ భూగర్భ జలాల శాఖకు చెందిన నలుగురు అధికారులు కాలుష్యం పెరిగిపోయిందని ఫ్యాక్టరీలో కెమికల్ ఉత్పత్తులను నిలిపివేయాలంటూ ఉత్తర్వులిచ్చారు. తుఫాన్ నగర్, చెరువుకొమ్ముపాలెం గ్రామాలతో పాటు పరిసర గ్రామాల్లో భూగర్భ జలాలు కలుషితం అయి కనీసం వాడకానికి కూడా పనికి రావని పరీక్షల ద్వారా తేల్చి నివేదిక ప్రభుత్వానికి పంపారు. దీంతో దశల వారీగా ఈ భగీరథ కెమికల్ ఫ్యాక్టరీని ఇక్కడ నుంచి తరలించాలని కూడా ఆ నివేదికలో పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లోని భూగర్భ జలల్లో మిల్లీ గ్రామ్ పర్ లీటర్‌లో 650 వరకు ఉండాల్సిన టీడీఎస్ 3,075 నుంచి 16,840 ప్రమాదకర స్థాయిలో ఉందని కూడా ఆ నివేదికలో పొందుపరిచారు. అప్పట్లో ఫ్యాక్టరీలో తయారవుతున్న ఉత్పత్తులను నిలిపేశారు కూడా.

రెన్యువల్ సమయంలో ప్రజాభిప్రాయ సేకరణ ఏమైంది...

ప్రమాదకర రెడ్ కేటగిరీ ఇండస్ట్రీని రెన్యువల్ చేయించాలంటే ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలి. అలాంటిది ఏమీ లేకుండానే రెన్యువల్ ఏవిధంగా చేశారని అధికారులపై స్థానిక ప్రజలు ధ్వజమెత్తుతున్నారు. అసలు 2019లో కాలుష్యం వల్ల ఫ్యాక్టరీలో ఉత్పత్తులను నిలుపుదల చేయాలని నలుగురు అధికారులతో కూడిన కమిటీ నివేదిక ఇస్తే 2022లో అంతా బాగుందని మరో అధికారుల బృందం నివేదిక ఇవ్వటంపై స్థానిక ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. మరి మధ్యలో ఫ్యాక్టరీ యాజమాన్యానికి, అధికారులకు ఏం జరిగిందంటూ విమర్శిస్తున్నారు. ఈ రెండేళ్లలో ఫ్యాక్టరీలో ఎలాంటి మార్పులు చేశారో ప్రజలకు చెప్పాలని అధికారులను నిలదీస్తున్నారు. ఫ్యాక్టరీ వ్యర్థాలను ఏం చేస్తున్నారో కూడా వివరించాలంటున్నారు. ఫ్యాక్టరీ లోపలే బోర్లు వేసి భూమిలోకి పంపుతున్నారన్న అనుమానాలను కూడా వ్యక్తం చేస్తున్నారు. అందువల్లనే చుట్టుపక్కల ఐదారు కిలో మీటర్ల వరకు భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని దుమ్మెత్తి పోస్తున్నారు. ఇక దుర్వాసన సంగతి చెప్పనలవి కాదు. అంతా బాగుందని అధికారులు నివేదిక ఇవ్వటం వల్లనే ఫిబ్రవరిలో నిర్వహించాల్సిన ఫ్యాక్టరీ రెన్యువల్‌ను 2023 జనవరి 2వ తేదీనే చేయించుకోవాల్సిన పరిస్థితి ఎందుకొచ్చిందని కూడా నిలదీస్తున్నారు.

ఫ్యాక్టరీలో ఉత్పత్తి అవుతున్న కెమికల్స్

భగీరథ ఫ్యాక్టరీలో దాదాపు పదుల సంఖ్యలో కెమికల్స్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. వాటిలో ప్రధానమైనవి...

- క్లోరోఫైరిపాస్
- క్లోరోఫైరిపాస్ మిథైల్
- ట్రిక్లోఫిర్
- ఫ్లూరోక్సిఫిర్
- ఇమిడోక్లోప్రిడ్
- క్లోడినాఫాప్‌ప్రొపార్గిల్
- ఫిప్రోనిల్
- వెట్ పౌడర్.. క్లోడినాఫాప్–15 శాతం
- వెట్‌గ్రాన్యుల్స్: ఇమిడాక్లోప్రిడ్–70 శాతం ఫిప్రోనిల్– 80 శాతం థైమెతోక్సామ్– 25 శాతం సస్పెన్షన్ కాన్సంట్రేట్స్
- ఫిప్రోనిల్– 5 శాతం
- బుప్రొఫెజిన్–25 శాతం. వీటితో పాటు ఇంకా అనేక రకాల కెమికల్స్‌ను తయారు చేస్తున్నారు.



భగీరథ కెమికల్ ఫ్యాక్టరీ లోపల ఒక భాగం

పంటలు పండటం లేదు



భగీరథ ఫ్యాక్టరీ వల్ల భూగర్భ జలాలు కలుషితం కావటంతో పంటలు పండటం లేదు. బోర్లు పూర్తిగా పనికిరాకుండా పోయాయి. ఫ్యాక్టరీ పక్కనే ఉన్న ఎర్రవాగులో నీరు రంగుమారిపోతున్నాయి. ఆ నీరు పెళ్లూరు, వల్లూరు, కొప్పోలు చెరువులకు వెళ్లటం వల్ల అక్కడ కూడా చెరువుల్లో జల చరాలు మృత్యువాత పడుతున్నాయి. గతంలో ఫ్యాక్టరీని ఇక్కడ నుంచి మారుస్తామని అధికారులు చెప్పారు. కానీ ఇప్పుడేమో గుట్టుచప్పుడు కాకుండా ఫ్యాక్టరీని రెన్యువల్ చేశారు. ఈ మధ్యలో ఏం జరిగిందో అర్థం కావటం లేదు.

– గోసుల వెంకట కృష్ణారెడ్డి, చెరువుకొమ్ముపాలెం

మా ప్రజల గోడు పట్టదా...



భగీరథ ఫ్యాక్టరీ వల్ల అనారోగ్యం పాలవుతున్నాం. మా ప్రజల గోడు పట్టించుకునే అధికారే లేకుండా పోయాడు. తుఫాన్ నగర్‌లో ప్రతి ఇంట్లో ఎవరో ఒకరికి అనారోగ్యం ఏర్పడుతోంది. కిడ్నీలు పాడవుతున్నాయి. కేన్సర్‌లాంటి రోగాల బారిన పడుతున్నాం. బోర్లలో నీరు వాడటానికి పనికిరాకుండా పోయాయి. ఫ్యాక్టరీ రెన్యువల్ చేసే సమయంలో అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టకుండానే ఫ్యాక్టరీకి అనుకూలంగా వ్యవహరించారు. ఇది చాలా దుర్మార్గం. ఇప్పటికైనా ఫ్యాక్టరీ పరిసర గ్రామాల ప్రజల అభిప్రాయాలను తీసుకోండి.

– చేవూరి అశోక్, తుఫాన్ నగర్

జగన్ మన నమ్మకం.. నిజం మన ఆయుధం

- శాశ్వత అభివృద్ధే లక్ష్యంగా పాలన
- జగనన్న సచివాలయ గృహ సారథుల శిక్షణ కార్యక్రమంలో బాలినేని



జగనన్న సచివాలయం గృహసారథుల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు: జగన్ మన నమ్మకం–నిజం మన ఆయుధం అని వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్, స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు స్థానిక విష్ణుప్రియ ఫంక్షన్ హాలులో నిర్వహించిన జగనన్న సచివాలయ గృహ సారథుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ శాశ్విత అభివృద్ధే లక్ష్యంగా మన పాలన సాగుతుందన్నారు. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగితేనే పారిశ్రామిక రంగం అయినా అభివృద్ధి చెందుతుందని, ఈ ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ కార్యక్రమాల వరద కొనసాగించారన్నారు. కరోనా సమయంలో ఆయన వ్యవహరించిన తీరు రాష్ట్ర ప్రజానీకానికి ఎనలేని ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. ఒంగోలు నియోజకవర్గాన్ని పరిశీలిస్తే నియోజకవర్గంలో శాశ్వత సమస్యల పరిష్కారంలో భాగంగా పోతురాజు కాలువ ఆధునికీకరణ పనులు జరుగుతున్నాయన్నారు. రూ.339 కోట్లతో తాగునీటి సమస్యకు కూడా నగరంలో చెక్ పెట్టేందుకు ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మాణం, పైపులైన్ల ఆధునికీకరణ పనులు త్వరలోనే మొదలుపెడతామని చెప్పారు. అదే విధంగా నగరంలో ఇళ్ల లేని పేదలను ఆదుకునేందుకు 25 వేల మందికి పట్టాలు కూడా తప్పకుండా త్వరలోనే పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. అబద్ధాలు చెప్పాల్సిన పనిలేదని, మనం చేస్తున్న మంచినే ప్రజలకు వివరించడం ద్వారా 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయదుందుభి మోగిస్తుందన్నారు.

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ పేదల కుటుంబాల్లో వెలుగులు నింపాలన్నదే జగన్‌మోహన్‌రెడ్డి తపన అన్నారు. అందులో భాగంగానే పేద కుటుంబాలకు ఒక వైపు సంక్షేమ పథకాలు కొనసాగిస్తూనే మరో వైపు వారి బిడ్డలకు ఉన్నతమైన విద్యను అందించడమే లక్ష్యంగా ఆంగ్ల మాధ్యమంతోపాటు పౌష్టికాహారం, పాఠశాల స్థితిగతులు మార్చడం, సాంకేతిక విద్యను అందుబాటులోకి తేవడం, డిగ్రీ పూర్తి కాగానే ఉద్యోగంతో కాలేజీ నుంచి బయటకు రావాలనే ఆలోచన ఇవన్నీ కూడా పేదల కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని చేస్తున్నవే అన్నారు. గతంలో తోపుడు బండ్ల యజమానులను ప్రైవేటు వడ్డీ వ్యాపారులు ఎంతగానో పీడించేవారని, కానీ నేడు జగనన్న తోడు, దర్జీలు, నాయీబ్రాహ్మణులు, రజకులకు అండగా నిలిచేందుకు అందిస్తున్న ఆర్థిక సాయం అన్నీ కూడా పేదరికం కారణంగా వారు ఆవేదన చెందకూడదనేదన్నారు.

ఒంగోలు నియోజకవర్గ పరిశీలకుడు ఆదినారాయణరావు మాట్లాడుతూ అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తుంటే అవాస్తవాలతో, కట్టుకథలతో నిత్యం ప్రజలను మభ్య పెట్టాలనే చూసే శక్తులు పెరిగిపోయాయన్నారు. వారందరినీ ధైర్యంగా ఎదుర్కోవాలంటే అందుకు అంబేద్కర్ చెప్పినట్లుగా నిజం కూడా ప్రతిరోజు ప్రచారంలో ఉండాలని, లేని పక్షంలో అబద్ధం రాష్ట్ర, దేశ భవిష్యత్తును నాశనం చేస్తుందనే సూక్తిని గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం జగనన్న సచివాలయాల గృహ సారథుల విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ శివకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి తలుపు తట్టడం ద్వారానే అవాస్తవానికి అడ్డుగోడ కట్టగలమన్నారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, ఏపీసీపీడీసీఎల్ డైరెక్టర్ రమాదేవి, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోలి తిరుపతిరావు, బీసీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు కటారి శంకర్, గంటా రామానాయుడు, చాత్తాడ శ్రీవైష్ణవ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్‌కుమార్, ఒంగోలు మండల పార్టీ కన్వీనర్ రాయపాటి అంకయ్య పాల్గొని జగనన్న గృహ సారథులకు అవగాహన కల్పించారు.



వైఎస్సార్ సీపీ బ్యాగు, మొబైల్ స్టిక్కర్ తదితర ప్రచార సామగ్రిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి

భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

● జాయింట్ కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



భూ సేకరణపై అధికారులతో సమీక్షిస్తున్న జేసీ అభిషిక్త్ కిషోర్


ఒంగోలు అర్బన్: ప్రభుత్వ అభివృద్ధి పనుల కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్పందన భవనంలో భూ సేకరణ అంశాలపై సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బెంగళూరు–కడప–విజయవాడ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణానికి అవసరమైన భూ సేకరణకు అవార్డులు మంజూరు చేయడంలో పురోగతి కనిపించాలన్నారు. 35 గ్రామాలకు 21 గ్రామాల్లో అవార్డులు మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ అంశంలో పురోగతి లేని తాళ్లూరు తహశీల్దారు, డిప్యూటీ తహశీల్దార్లకు షోకాజ్ నోటీసులు అందచేయాలని డీఆర్‌ఓను ఆదేశించారు. ప్రభుత్వ భూమిని సంబంధిత ప్రాజెక్టు అధికారులకు త్వరగా అప్పగించాలన్నారు. ఎన్‌హెచ్ 765కు సంబంధించిన పనులన్నీ మార్చి 31వ తేదీ నాటికి పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించాలన్నారు. ఎన్‌హెచ్ 565 అవార్డులు మంజూరైన భూములను ఎన్‌హెచ్ఏఐకి అప్పగించాలన్నారు. గుంటూరు–గుంతకల్లు రైల్వే మార్గానికి భూ సేకరణ నిధులు జమైనందుకు భూములను వెంటనే రైల్వే అధికారులకు అప్పగించాలన్నారు. నడికుడి–శ్రీకాళహస్తి రైల్వే లైనుకు సంబంధించి అవార్డు పాసయినందున ఆ భూమిని కూడా తక్షణమే అప్పగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గూడూరు–విజయవాడ ట్రిప్లింగ్ రైల్వే మార్గం పెండింగ్ భూ సేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో డీఆర్‌ఓ చిన ఓబులేసు, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, ఒంగోలు, కనిగిరి ఆర్డీవోలు విశ్వేశ్వరరావు, సందీప్‌కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గ్లోరియా, ఉమాదేవి, మండల తహశీల్దార్లు పాల్గొన్నారు.

కాళహస్తీశ్వరునికి సూర్యకిరణాభిషేకం

కురిచేడు: స్థానిక జ్ఞానప్రసూనాంబా సమేత కాళహస్తీశ్వరస్వామి ఆలయంలోని మూల విరాట్‌లను సూర్యకిరణాలు అభిషేకించాయి. వాకలికి 30 అడుగుల దూరంలో గర్భగుడిలో ఉన్న మూల విరాట్‌లను సూర్య కిరణాలు తాకాయి. ప్రతి ఏడాది ఉత్తరాయణ పుణ్యకాలం ఆరంభంలో, దక్షిణాయన పుణ్యకాలం ఆరంభంలో ఈ అద్భుత సన్నివేశం జరుగుతుంది.



సూర్యకిరణాలు తాకిన కాళహస్తీశ్వరుడి మూల విరాట్



సూర్యకిరణాలు తాకిన జ్ఞానప్రసూనాంబ మూలవిరాట్

క్లుప్తంగా

శనేశ్వరాలయంలో జిల్లా జడ్జి ప్రత్యేక పూజలు



శనేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న జడ్జి దంపతులు

జరుగుమల్లి(సింగరాయకొండ): జరుగుమల్లి మండలం నర్శింగోలులో ప్రసిద్ధి చెందిన శనేశ్వ రాలయంలో జిల్లా అదనపు న్యాయమూర్తి శివ కుమార్ దంపతులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు జంధ్యాల చంద్ర భాస్కరశా స్త్రి ఆధ్వర్యంలో శనేశ్వరునికి తైలాభిషేకం, హోమాలు, శివునికి అభిషేక పూజలు చేశారు. శివకుమార్ దంపతులను ఆలయ మర్యాద లతో ఆశీర్వచనం చేసి సత్కరించారు. అంతకు ముందు శివకుమార్ దంపతులకు పూర్ణకుం భంతో స్వాగతం పలికారు. కందుకూరు సెషన్స్ జడ్జి విజయకుమార్ పాల్గొన్నారు.

టంగుటూరు: మండలంలోని జమ్ముల పాలెం పంచముఖేశ్వర సమేత 1116 శివలిం గాల ఆలయంలో జిల్లా అదనపు న్యాయమూ ర్తి శివకుమార్ దంపతులు, కందుకూరు సెషన్స్ జడ్జి విజయ్‌కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికి పూజలు చేయించారు.

కారుటైరు పేలి యువకుడు మృతి

● తిరుమల దర్శనానికి వెళ్లి వస్తూ తిరిగిరాని లోకాలకు



ప్రమాదంలో మృతి చెందిన లతీఫ్

మార్టూరు: జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న కారు టైరు పేలి అదుపుతప్పడంతో ఓ యువ కుడు మృతి చెందగా నలుగురు స్వల్పంగా గాయ పడ్డారు. ఈ సంఘటన మండలంలోని కోనంకి ఇసుక దరిశి గ్రామాల మధ్యగల పెట్రోలు బంకు సమీపంలో శుక్రవారం రాత్రి జరిగింది. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని కుమ్మరిపాలెం కాలనీకి చెందిన షేక్ లతీఫ్ (24), ఎల్లగాల నరేం ద్ర, కన్నెబోయిన అవినాష్, సురేష్, గోపి స్నేహి తులు. వీరిలో లతీఫ్‌కు గల్ఫ్‌లో ఉద్యోగం రావ డంతో రెండు నెలల్లో వెళ్లాల్సి ఉంది. ఈ క్రమం లో అవినాష్ తన కాబోయే భార్యతో పాటు తన ముగ్గురు స్నేహితులతో కలిసి నరేంద్ర కారు నడుపుతుండగా తిరుమల దైవదర్శనానికి వెళ్లి శుక్రవారం స్వస్థలానికి తిరుగు ప్రయాణ మయ్యారు. జాతీయ రహదారిపై కోనంకి సమీపంలో వీరు ప్రయాణిస్తున్న కారు పెట్రోలు బంకుకు ఎదురుగా కారు ముందు టైరు ఒక్కసారిగా పేలడంతో అదుపుతప్పిన కారు ముందు వెళుతున్న లారీని స్వల్పంగా తాకుతూ వెళ్లి పల్టీలు కొట్టింది. ప్రమాద తీవ్ర తకు డ్రైవర్ సీటు పక్కన కూర్చొన్న లతీఫ్ తలకు తీవ్ర గాయాలు కాగా మిగిలిన నలుగురు స్వల్పగాయాలతో బయట పడ్డారు. విషయం తెలిసిన ఎస్ఐ కమలాకర్ సిబ్బం దితో ఘటనా స్థలికి చేరుకొని ప్రమాదం జరి గిన తీరును పరిశీలించారు. క్షతగాత్రులను 108 వాహనం ద్వారా స్థానిక ప్రభుత్వాసు పత్రికి తరలించగా లతీఫ్ అప్పటికే మృతి చెం దినట్లు వైద్యులు ధృవీకరించారు. పోస్టు మార్టం అనంతరం లతీఫ్ మృతదేహాన్ని అధి కారులు బంధువులకు అప్పగించారు. పోలీ సులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నారు.



కారును పరిశీలిస్తున్న ఎస్ఐ కమలాకర్

పృథులాద్రికి బ్రహ్మోత్సవాల కళ

● మార్చి1 నుంచి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలు
● 6న పృథులగిరి లక్ష్మీనృసింహ స్వామి తిరునాళ్ల

మర్రిపూడి: రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన దేవాలయాలల్లో ఒకటిగా నిలిచిన పృథులగిరి లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 1 నుంచి ఎంతో వైభవోపేతంగా జరగ నున్నాయి. ఇప్పటికే తిరునాళ్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కార్యనిర్వ హణాధికారి బి.శ్రీనివాసులు తెలిపారు. పరి ధిలోని శ్రీ పృథులగిరిపై వెలసిన లక్ష్మీ నృసిం హస్వామి బ్రహ్మోత్సవాలు ఏటా ఫాల్గుణ శుద్ధ దశమి నుంచి ఎంతో వైభవంగా జరుగు తాయి. స్వస్తిశ్రీ శుభకృతనామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ దశమి నుంచి బ్రహ్మోత్సవాలు ఈ ఏడాది ఎంతో ప్రత్యేకతను సంతరించుకు న్నాయి. బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు లక్ష సంఖ్యలో పాల్గొనడం ఎంతో విశే షం. పూర్వకాలం ఎందరో రుషులు, మునులు ఈకొండపై నివాసం ఉండేవారని, ఈ కొండ వికసించిన కమలం వలే వృత్తాకా రంలో ఉండటంతో ఈ క్షేత్రానికి పృథులకొండ అనే పేరు వచ్చింది. ఈ ప్రదేశంలో పెద్ద పెద్ద గుహలు, దోనెలు, పచ్చని చెట్లు ఆహ్లాదకరం గా ఉండటంతో భక్తులను విశేషణంగా ఆకర్షిం చాయి. పృథిలేశ్వరుడు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఇలవేల్పుగా కొలుస్తారు. శివుడు, విష్ణుదేవాలయం ఒకేచోట ఉండటంతో బ్రహ్మో త్సవాలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. అహోబిళం క్షేత్రం తర్వాత శివ, విష్ణువులు ఒకేచోట ఉండటం చాలా అరుదు అని భక్తులు భావిస్తుంటారు. పృథులాద్రిని పంచనాద్రి అని కూడా పిలుస్తుంటారు. కొండ ప్రాంతం లో వాతావరణం చాలా ప్రశాంతంగా ఆహ్లాద కరంగా ఉండటంతో మునులు, సిద్ధులు ఇక్కడ నివశిస్తూ శివలింగాన్ని ప్రతిష్టించి, దానికి నిర్మమహేశ్వరుడు అని నామకరణ చేసి నాలుగు దిక్కుల నాలుగు లింగాకృతులు ప్రతిష్టిచడంతో పంచనాద్రి అనే పేరు వచ్చి




కొండ కింద అభయమిచ్చే ఆంజనేయస్వామి

నట్లు చరిత్ర ఆధారాలను బట్టి తెలుస్తుంది.

ఆలయ చరిత్ర..

క్రీస్తు శకం 6,7 శతాబ్దంలోని తొలి చాణుక్యుల కాలంలో దేవుని గర్భగుడి, ఆలయం, మం డపం నిర్మాణం, గణపతి, అమ్మవారు, నం దీశ్వరుని విగ్రహాలు ప్రతిష్టించారు. నరసింహ స్వామి భక్తుడైన సాళువ తెలుంగురాయులు 1450–60 లో పృథులసీమను పాలించిన సమ యంలో పృథులగిరిపైన గుడి, కోనేరును తవి ్వంచడంతో ఈ ఆలయం అహోబిళ క్షేత్ర ప్రభావాన్ని సంతరించుకుందని చరిత్ర తెలి యజేస్తుంది. 1914–15లో తాడివారిపల్లె అయ్యవార్లు శ్రీ రామకవచం లక్ష్మీనారాయణ అయ్యవారి ఆధ్వర్యంలో లక్ష్మీనారాయణ యం త్రసహితంగా ప్రతిష్టించారు. 19వ శతాబ్దంలో వేంకటగిరిరాజా వారు దేవస్థానానికి ప్రధాన ధర్మకర్తగా గుర్తింపు పొందిన తర్వాత గాలి గోపురం, దేవాలయం పునరుద్ధరణ జరిపించి 136 ఎకరాల మెట్టభూమిని దానం చేశారు. అయితే శతాబ్దాల క్రితం వరకు ఇక్కడ నరసిం హ క్షేత్రం ఒక్కటే ఉండేదని బ్రహ్మోత్సవాలు జరిగే సమయంలో ప్రజలు అక్కడికి చేరి ఉత్సవాలు నిర్వహిస్తూ దక్షణప్రాంతానికి ఉన్న కొంత ఎతైన ప్రదేశాల్లో బసచేశారు. దీనికి



స్వామి వద్దకు చేరుకునే మెట్ల మార్గం

సమీపాన లింగాకృతి ఒక శిల ఉంది. శిల సమీపంలో సత్రం నిర్మించాలనే ఉద్దేశంతో పునాదులు తవ్వుతుంటే పూర్వపు ఇటుకలతో కట్టిన ఆలయ లింగాకృతి కన్పించింది. తర్వాత ఆలయ పునాదులు, దేవాలయం, గణ పతి, నందీశ్వరునితో పాటు మరికొన్ని విగ్ర హాలు తవ్వకాలలో లభించాయి. వారు నిర్మిం చిన ఆలయాలు పూర్తిగా శిథిలం కావడంతో 1952లో పెదారికట్ల గ్రామానికి చెందిన ఏ లక్ష్మయ్య, జి.నరసింహారావు శ్రేష్ఠి అనే వ్యక్తులు ఆలయాన్ని పునర్‌ః నిర్మించారు. దశా బ్దాల క్రితం వర్షాలు లేక క్షామం ఏర్పడితే ఈశ్వరునికి కోనేటి నీటితో అభిషేకం చేయిం చగా వర్షాలు కురిశాయని పెద్దలు చెబుతారు.

భక్తులదొన ప్రత్యేకత..

పృథులగిరి ఆలయానికి దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలో ఎత్తయిన ప్రదేశంలో భక్తులదొన ఉంది. ఈ దొన నుంచి పూర్వీకులు నీళ్లు తెచ్చి స్వామికి అభిషేకం చేసినట్లు తెలు స్తుంది. కాలానుగుణంగా మారి నేడు బచ్చలదొ నగా పిలువబడే ఈ దొన భక్తులను ఎంతో విశే షంగా ఆకర్షిస్తుంది. ఎత్తయిన ప్రదేశంలో ఓ పెద్ద రాయికి మధ్య వృత్తాకారంలో రంధ్రం ఉండటం , ఆ రంధ్రం ఎప్పుడూ నీరు ఉండటం ఆశ్చ ర్యాన్ని కల్గిస్తుంది. ఈ నీరు చల్లగా తియ్యగా ఉం డటం మరో విశేషం అని భక్తులు చెబుతారు.

తిరునాళ్లకు బందోబస్తు..

తిరునాళ్ల బందోబస్తుకు ఇద్దరు సీఐలు, ముగ్గురు ఎస్సైలు, 20 మంది కానిస్టేబుళ్లను ఏర్పాటు చేశారు. తిరునాళ్లకు వచ్చే భక్తుల సౌకర్యార్థం 20 ఆర్టీసీ బస్సులు ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలి పారు.





స్వామి గర్భగుడి, (ఇన్‌సెట్‌లో) లక్ష్మీనృసింహస్వామి మూలవిరాట్

తిరునాళ్లకు వెళ్లాలంటే ......

ఒంగోలు నుంచి కర్నూలు వెళ్లే ప్రధాన రహదారిలో పొదిలి ఉంది. అక్కడి నుంచి 12 కిలోమీటర్లు దూరం ఉన్న మర్రిపూడి చేరుకుంటే 5 కిలోమీటర్లు దూరం ఉన్న పృథు లగిరి లక్ష్మీనృసింహస్వామిని దర్శిం చుకోవచ్చు. పొదిలి, మర్రిపూడి నుంచి ఘాట్‌రోడ్ సౌకర్యం ఉంది. అన్ని రకాల వాహనాల్లో కొండపైకి చేరుకోవచ్చు.

పురాతన విగ్రహం చోరీ దొంగలు అరెస్టు

● విగ్రహంలో బంగారం, వజ్రాలు ఉంటాయన్న ఆశతోనే చోరీ, ధ్వంసం
● చోరీ కేసులో ఆరుగురు నిందితుల అరెస్టు
● విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన డీఎస్పీ నారాయణస్వామి
● త్వరితగతిన కేసును ఛేదించిన ఎస్సై, సిబ్బందికి అభినందనలు

తాళ్లూరు: పురాతన విగ్రహాల్లో బంగారం, వజ్రాలు ఉంటాయన్న దురాశతోనే తాళ్లూరు శివాలయంలో వినాయక విగ్రహాన్ని చోరీ చేసి ధ్వంసం చేశారని డీఎస్పీ నారాయణస్వామి రెడ్డి తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవర ణలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వివరాలు వెల్లడించారు. తాళ్లూరు శివాలయంలో పురాతన వినాయక స్వామి రాత్రి విగ్రహం జనవరి 8న చోరీకి గురైనట్లు పూజారి బెల్లంకొండ సాయి ఫిర్యాదుతో ఎస్సై ప్రేమ్‌కుమార్ కేసు నమోదు చేశారు. దర్శి డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి, దర్శి సీఐ రామకోటయ్య ఆధ్వర్యంలో దర్యాప్తు వేగవంతం చేశారు. పురాతన విగ్ర హాల్లో బంగారం, వజ్రాలు ఉంటాయని ఆ సంపదతో ఒక్కసారిగా ధనవంతులు కావా లన్న దురాశతోనే పురాతన విగ్రహాలను దొం గలిస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్లు డీఎస్పీ వివరించారు. కేసులో ఆరుగురు నిందితులైన ముండ్లమూరు మండలం కెల్లంపల్లి పం చాయతీ విరాట్‌నగర్‌కు చెందిన పూరిమిట్ల గోపాలక్రిష్ణ, నందమూరినగర్‌కు చెందిన పూరిమిట్ల వెంకటేశ్వర్లు, కురిచేడు మండలం దేకనకొండకు చెందిన షేక్ హుస్సేన్, మద్ది పాడు మండలం, ఇనమనమెళ్లూరుకు చెందిన కొలంకలూరి సుబ్బయ్య, టంగుటూరు మం డలం వల్లూరు గ్రామానికి చెందిన వల్లూరి అంజనేయులు, మద్దిపాడు గ్రామానికి చెం దిన షేక్ అబ్దుల్ బాషలను అరెస్టు చేశారు. జనవరి 7వ తేదీ రాత్రి ఒకటి నుంచి రెండు



విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న దర్శి డీఎస్పీ నారాయణ స్వామి రెడ్డి

గంటల సమయంలో తాళ్లూరు శివాలయంలో విగ్రహాన్ని దొంగిలించి బొలేరో వాహనంలో గుండ్లకమ్మ నది ఒడ్డుకు చేర్చారు. అనంతరం విగ్రహాన్ని ధ్వంసం చేసి చూడగా అందులో ఎటువంటి బంగారం, వజ్రాలు లభించలేదు. దీంతో విగ్రహాన్ని నదిలో నిమజ్జనం చేశారు. పోలీసుల విచారణ అనంతరం విగ్రహాన్ని నది ప్రాంతం నుంచి బయటకు తీసి యథావి ధిగా పేర్చి చూడగా పురాతన విగ్రహం అన వాళ్లు వచ్చాయి. నిందితులు ఉపయోగించిన బొలేరో వాహనం, రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను సకా లంలో అరెస్టు చేసి పురాతన విగ్రహాన్ని రికవరీ చేసిన ఎస్సై ప్రేమ్‌కుమార్, కానిస్టే బుళ్లు రాములు, శేషగిరి, విజయ్‌లను డీఎస్పీ అభినందించారు.

దురాశకు పోయి మోసపోవద్దు..

ప్రజలు దురాశకు పోయి మోసగాళ్ల చేతిలో మోసపోవద్దని డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి హితవు చెప్పారు. పురాతన విగ్రహాల్లో ఏదైనా రాళ్లల్లో వజ్రాలు, బంగారు నగలు ఉండవని చెప్పారు. గతంలో ఎక్కడో ఒక చోట ఇటువం టి వారు మోసపోయి ఉంటారని, వారు అదే పనిలో ఇతరుల మాటలు విని ఇలా దురాశకు పోతారని చెప్పారు. భూమిలో నిధులు దొరుకుతాయని, పురాతన నివాసాల్లో ఉం టాయని ఎవరైనా చెప్పిన మాటలు విని మోస పోవద్దని సూచించారు. బంగారు నాణాలు, బిస్కెట్లు దొరికాయని, తక్కువ ధరకు ఇస్తామని కొందరు మాయమాటలు చెబుతుం టారని, వారి మాటలు నమ్మి ఎవ్వరూ మోసపోవద్దన్నారు. అటువంటి మోసగాళ్ల విషయమై ఏదైనా సమాచారం ఉంటే పోలీసు లకు తక్షణం అందించాలని డీఎస్పీ కోరారు. సమావేశంలో దర్శి సీఐ రామకోటయ్య, ఎస్సై ప్రేమ్‌కుమా పాల్గొన్నారు.

రెండు సార్లు క్షేమం.. మూడో సారి ముక్కలు

తాళ్లూరులో 11వ శతాబ్దంలో వెలిసిన రామ లింగేశ్వర స్వామి ఆలయంలోని వినాయక స్వామి విగ్రహం గత ఎనిదేళ్ల వ్యవధిలో రెండు సార్లు చోరీకి గురైంది. అతి పురాతన విగ్రహా లను దొంగలిస్తున్న ముఠా పనే అని అప్ప ట్లోనే తలచారు. అయితే సమీప పొలాల్లో వది లివెళ్లటంతో తిరిగి దేవస్థానానికి చేర్చారు. అయితే గత నెల 7వ తేదీన ఇదే విగ్రహాన్ని మద్దిపాడు మండలం గుండ్లకమ్మ నది ఒడ్డుకు చేర్చి దుండగులు ధ్వంసం చేయడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండు సార్లు క్షేమంగా దేవాలయానికి చేరిన విగ్రహం మూడోసారి ముక్కలు కావటంపై భక్తులు చర్చించుకుంటున్నారు. అయితే త్వరగా కేసును ఛేదించి, దుండగులను పట్టుకున్న పోలీస్ అధికారులకు ప్రశంసిస్తున్నారు.

ఉరేసుకొని విద్యార్థిని ఆత్మహత్య

● అనుమానాస్పద మృతిగా కేసు నమోదు

కనిగిరి రూరల్: పట్టణంలోని కొత్తూరులో ఓ విద్యార్థిని ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసుల కథనం ప్రకారం..పీసీపల్లి మండలం పాలేటిపల్లికి చెందిన ఎస్ రమణారెడ్డి స్థానిక కొత్తూరులో అద్దె ఇంట్లో నివసిస్తున్నారు. స్వగ్రామంలో ఇం టిని కట్టుకునే క్రమంలో ప్రతి రోజు ఊరికి వెళ్లి వస్తున్నారు. మృతురాలు శీలం సం ధ్య(16) పట్టణం ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ చదువుతుండగా, తమ్ముడు రఘునా థరెడ్డి 8వ తరగతి చదువుతున్నాడు. ఇద్దరూ కనిగిరిలోని ఇంట్లోనే ఉండి చదువుకుం టున్నారు. శుక్రవారం రఘునాథరెడ్డి స్కూల్‌కు వెళ్లగా..సంధ్య ఇంట్లోనే ఉంది. ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకుంది. పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన తమ్ముడు రఘునాథరెడ్డి అక్క ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకుని మృతి చెందడాన్ని గమ నించి తల్లి దండ్రులకు సమాచారం ఇచ్చాడు. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

మోటార్ సైకిళ్ల దొంగకు సంకెళ్లు



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ నారాయణరెడ్డి



రికవరీ చేసిన మోటార్ సైకిళ్లు

● 22 మోటార్ సైకిళ్లు స్వాధీనం

కొనకనమిట్ల: జల్సాలకు అలవాటు పడి మోటార్‌సైకిళ్ల దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి నుంచి 22 మోటార్ సైకిళ్లను రికవరీ చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో దర్శి డీఎస్పీ నారాయణస్వా మిరెడ్డి, పొదిలి సీఐ సుధాకరరావు, కొనకనమిట్ల ఎస్సై కడలి దీపికలు కేసు వివరాలు వెల్లడించారు. కొనకన మిట్ల మండలం వాగుమడుగు గ్రామానికి చెందిన జాజం బుజ్జి కొన్నేళ్లుగా దొంగతనాలు చేస్తున్నాడు. ఇళ్ల ముందు ఉంచిన మోటార్ సైకిళ్లను టార్గెట్ చేసుకొని తెలివిగా తాళాలు లేకుండానే బండి స్టార్ట్ చేసు కొని వాహనాలను తీసుకెళ్లేవాడు. గుంటూరు, ప్రకాశం జిల్లాలతో పాటు కడప, హైదరాబాద్ ప్రాం తాల్లో మోటార్ సైకిళ్లు దొంగిలించి తక్కువ ధరలకు అమ్మి వచ్చిన డబ్బుతో జల్సాలు చేసేవాడు. ఆత నిపై గిద్దలూరు పోలీస్‌స్టేషన్‌లో కూడా మోటార్ సైకిల్ దొంగతనం కేసు నమోదైంది. అందిన సమాచారం మేరకు..డీఎస్పీ, సీఐ సూచనల మేరకు..ఎస్సై దీపిక సిబ్బందితో కలిసి నిందితుడిని వాగు మడుగులో పట్టుకొని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. నిందితున్ని విచారించగా దొంతనాలను అంగీ కరించడంతో అతని వద్ద నుంచి 22 మోటార్‌సైకిళ్లను రికవరీ చేశారు. వాటి విలువ సుమారు రూ.13 లక్షలు ఉంటుందని సీఐ సుధాకర్ తెలిపారు. మోటార్ సైకిళ్ల దొంగను పట్టుకొని అరెస్టు చేయడంతో పాటు 22 మోటార్ సైకిళ్లను రికవరీ చేసిన ఎస్సై దీపిక, స్టేషన్ సిబ్బందిని డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి, సీఐ సుధాకర రావులు ప్రత్యేకంగా అభినందిం చారు. నిందితుడు బుజ్జిని కోర్టులో హాజరుపరుస్తామని పేర్కొన్నారు.